# పార్లమెంటు చట్టాలు.. పరిపాలనా ఆదేశాలు




**పరిపాలనా సంబంధాలు**

- కేంద్ర రాష్ట్రాల మధ్య సాధారణ పరిస్థితుల్లో పరిపాలనా సంబంధాలను విస్తృతంగా ఈ భాగం లో పొందుపరిచారు.
- ఈ సంబంధాలనే మున్సిపల్ సంబంధాలు అని అంటారు. దైనందిన పరిపాలన అంశాలను కూడా కేంద్ర ప్రభుత్వం నియంత్రిస్తుంది.

**ప్రకరణ 256**

- ప్రతి రాష్ట్ర ప్రభుత్వం తన కార్యనిర్వహణాధికారాలను పార్లమెంటు చేసిన చట్టాలకు లోబడి వినియోగించాలి. ఇందుకోసం కేంద్రం రాష్ట్రాలకు కొన్ని పరిపాలనా ఆదేశాలను జారీ చేయవచ్చు.

**ప్రకరణ 257**

- కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ కార్యనిర్వహణాధికారాలను నియంత్రించవచ్చు. రాష్ట్రాలు తమ అధికారాలను వినియోగించుకునే సందర్భంలో కేంద్ర ప్రభుత్వ అధికారాలను ప్రశ్నించే విధంగా ఉండరాదు.
- రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ ఆస్తులైన రైల్వేలు, టెలికమ్యూనికేషన్లు మొదలైన ఇతర కేంద్ర ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలి. వాటి పరిరక్షణకు అయ్యే ఖర్చు కేంద్రం రాష్ట్రాలకు తిరిగి చెల్లిస్తుంది.

**ప్రకరణ 258**

- రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్ అంగీకారంతో షరతులతో, షరతులు లేకుండా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని పాలనా విధులను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించవచ్చు.

**ప్రకరణ 258 (ఎ)**

- రాష్ట్ర గవర్నర్, కేంద్ర ప్రభుత్వ సమ్మతితో షరతులతో, షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వ పాలనా విధులను కేంద్ర ప్రభుత్వానికి బదలాయించవచ్చు.
- ప్రకరణ 258(ఎ) లో ఉన్న అంశాలను 1956 లో 7వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు.
- ప్రకరణ 259ని 1956లో 7వ రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించారు.

**ప్రకరణ 260**

- భారత ప్రభుత్వం ఒక ఒప్పందం ద్వారా దేశం బయట ఉన్న భూభాగాల పరిపాలనను చేపట్టవచ్చు.

**ప్రకరణ 261**

- దేశంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, సంస్థలు జారీ చేసిన ధ్రువ పత్రాలను పబ్లిక్ రికార్డులను న్యాయ తీర్పులపై నమ్మకముంచి గౌరవించాలి.

**ప్రకరణ 262**

- అంతర్రాష్ట్ర నదీ జలాలు, నదీ లోయకు చెందిన జలాల వినియోగం పంపిణీ లేదా నియంత్రణకు సంబంధించిన వివాదాలను పరిష్కరించడానికి పార్లమెంటు ప్రత్యేక ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేయవచ్చు.

**ప్రకరణ 263**

- రాష్ట్రపతి ఒక అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటు చేయవచ్చు. అంతర్రాష్ట్ర మండలికి ప్రధాన మంత్రి హోదారీత్యా అధ్యక్షుడిగా ఉంటాడు.
- అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల పాలకులు ఇందులో సభ్యులుగా ఉంటారు.
- అంతర్రాష్ట్ర వివాదాలకు సంబంధించిన అంశాలపై విచారణ చేసి సలహాలు ఇస్తారు. మొదటిసారి 1990లో అంతర్రాష్ట్ర మండలిని ఏర్పాటు చేశారు.

**అంతర్రాష్ట్ర సంబంధాలు**

- ఒక సమాఖ్య వ్యవస్థ విజయవంతంగా పని చేయడానికి కేంద్ర, రాష్ట్ర సంబంధాలు ఎంత ముఖ్యమో, అంతర్రాష్ట్ర సంబంధాలు కూడా అంతే ముఖ్యం అనే వాస్తవాన్ని గుర్తించిన రాజ్యాంగ నిర్మాతలు అంతర్రాష్ట్ర వివాదాలను పరిష్కరించడానికి, స్నేహపూరిత వాతావరణాన్ని కల్పించడానికి రాజ్యాంగంలో కొన్ని ఏర్పాట్లు చేశారు. అందులో ముఖ్యమైనవి కింది విధంగా ఉన్నాయి.

**అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల పరిష్కారం**

- ప్రకరణ 262 ప్రకారం అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాలను సత్వరమే పరిష్కరించడానికి పార్లమెంటు ఒక చట్టం ద్వారా ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయవచ్చు. అలాంటి వివాదాలను నేరుగా ట్రిబ్యునల్ పరిష్కరిస్తుంది.
- ఇందుకోసం 1956లో అంతర్రాష్ట్ర జలాల వివాదాల చట్టం, రివర్‌బోర్డు చట్టాన్ని రూపొందించారు.
- ఇప్పటివరకు దేశంలో ఆరు అంతర్రాష్ట్ర నదీ జలాలు ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేశారు. అవి..

1. **కృష్ణా నదీ జలాల ట్రిబ్యునల్ 1969:** దీని పరిధిలోకి వచ్చే రాష్ట్రాలు మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ, తెలంగాణ.
2. **గోదావరి నదీ జలాల ట్రిబ్యునల్ 1969:** మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ, మధ్యప్రదేశ్, తెలంగాణ.
3. **నర్మదా నదీ జలాల ట్రిబ్యునల్ 1969:** రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర.
4. **రావి, బియాస్ నదీ జలాల ట్రిబ్యునల్ 1986:** పంజాబ్, హర్యానా.
5. **కావేరీ నదీ జలాల ట్రిబ్యునల్ 1990:** కర్ణాటక, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి.
6. **కృష్ణా నదీ జలాల ట్రిబ్యునల్ II-2004:** మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ, తెలంగాణ

**సింగిల్ ట్రిబ్యునల్**

- పార్లమెంటులో 2017లో నూతన చట్టాన్ని ప్రతిపాదించారు. 1956లో రూపొందించిన అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల పరిష్కార చట్టాన్ని సవరిస్తారు. తద్వారా వివిధ నదీ జలాల వివాదాల పరిష్కారానికి ప్రత్యేక ట్రిబ్యునళ్ల రద్దు చేసి సింగిల్ ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.
- ఇందులో చైర్మన్, వైస్ చైర్మన్, ఆరుగురు సభ్యులు మించకుండా ఉంటారు.
- సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, సెంట్రల్ వాటర్ ఇంజినీరింగ్ సర్వీసు నుంచి ఇద్దరు నిష్ణాతులను సభ్యులుగా నియమిస్తారు.
- చైర్మన్ పదవీ కాలం ఐదు సంవత్సరాలు. పదవీ విరమణ వయస్సు 70 సంవత్సరాలు. సభ్యులు 70 సంవత్సరాలకు పదవీ విరమణ చేస్తారు లేదా సంబంధిత కేసుపై ట్రిబ్యునల్ నిర్ణయం వచ్చిన వెంటనే పదవీ విరమణ చేస్తారు.
- ఈ ట్రిబ్యునల్ తీర్పు మూడు సంవత్సరాల వరకు ఉంటుంది. అవసరమనుకుంటే మరో రెండు సంవత్సరాలు పొడిగించవచ్చు.
- ట్రిబ్యునల్ తీర్పు సుప్రీంకోర్టు తీర్పుతో సమానంగా ఉంటుంది. కాబట్టి సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదు.

**గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్**

(101వ రాజ్యాంగ సవరణ చట్టం 2016)

- దేశవ్యాప్తంగా ఏకీకృత పరోక్ష పన్ను విధానాన్ని అమలు చేయడానికి వస్తు సేవల పన్ను చట్టాన్ని 122వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా 2014లో ప్రవేశపెట్టారు.
- ఈ బిల్లును లోక్‌సభ 2015, మే 6న, రాజ్యసభ 2016, ఆగస్టు 3న ఆమోదించాయి.
- 2016, సెప్టెంబర్‌లో 20పైగా రాష్ట్రాలు బిల్లుకు ఆమోదం తెలిపాయి.
- అసోం రాష్ట్రం తొలిసారి ఆగస్టు 30న, ఏపీ సెప్టెంబర్ 8న ఈ బిల్లుకు ఆమోదం తెలిపాయి. రాష్ట్రపతి సెప్టెంబర్ 8న దీన్ని ఆమోదించారు.
- తర్వాత ఈ బిల్లును 101వ రాజ్యాంగ సవరణ చట్టంగా మార్చారు. 2017, జూలై 1 నుంచి జీఎస్టీ దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది.

**కొత్తగా చేర్చిన ఆర్టికల్స్**

- 264-A: జీఎస్టీకి సంబంధించి పార్లమెంట్, రాష్ట్ర శాసన సభలు చట్టాలను రూపొందిస్తాయి.
- 269-A: అంతర్రాష్ట్ర వస్తు సేవలు, వ్యాపారం, వాణిజ్యానికి సంబంధించిన పన్ను విధింపు, వసూళ్లకు సంబంధించింది.
- 279-A: 101వ రాజ్యాంగ సవరణ చట్టం అమల్లోకి వచ్చిన రోజు నుంచి 60 రోజుల్లో 'వస్తు సేవల పన్ను మండలి'ని రాష్ట్రపతి ఏర్పాటు చేయాలి.
- కేంద్ర ఆర్థిక మంత్రి దీనికి అధ్యక్షుడిగా ఉంటారు. కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు.
- సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్ చైర్మన్ శాశ్వత ఆహ్వానితుడిగా ఉంటారు. 3/4వ వంతు మెజారిటీతో నిర్ణయాలు చేస్తారు.

**జోనల్ కౌన్సిళ్లు (ప్రాంతీయ మండలాలు)**

- జోనల్ కౌన్సిళ్లు చట్టపర సంస్థలు. 1956లో రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం ద్వారా వీటిని ఏర్పాటు చేశారు. దేశాన్ని ఐదు జోన్లుగా విభజించారు. అవి..

**ఉత్తర మండలం:** ఇందులో జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, రాజస్థాన్, ఢిల్లీ రాష్ట్రాలున్నాయి. దీని ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉంది.

**దక్షిణ మండలం:** ఏపీ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి. దీని ప్రధాన కార్యాలయం చెన్నైలో ఉంది.

**పశ్చిమ మండలం:** గుజరాత్, మహారాష్ట్ర, గోవా, దాద్రా, నగర్ హవేలి, డామన్ డయ్యూ. దీని ప్రధాన కార్యాలయం ముంబైలో ఉంది.

**తూర్పు మండలం:** బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా. కోల్‌కతాలో దీని ప్రధాన కార్యాలయం ఉంది.

**మధ్య మండలం:** ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్. ప్రధాన కార్యాలయం అలహాబాద్‌లో ఉంది.

**ఈశాన్య మండలం:** పైన పేర్కొన్న ఐదు జోన్లకు అదనంగా ఈశాన్య మండలాన్ని ప్రత్యేకంగా పార్లమెంటు చట్టం ద్వారా 1971లో ఏర్పాటు చేశారు. ఇందులో అసోం, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, త్రిపుర, సిక్కిం రాష్ట్రాలున్నాయి.

- సిక్కింను ఎనిమిదో రాష్ట్రంగా (ఈశాన్య రాష్ట్రాల్లో) 1994లో ఈశాన్య మండలంలో చేర్చారు.

**నిర్మాణం**

- ప్రతి జోనల్ కౌన్సిల్‌లో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇద్దరు ఇతర మంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలకులు, ప్రణాళికా సంఘం నామినేట్ చేసిన సభ్యుడు.
- ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు, ఆయా రాష్ట్రాల అభివృద్ధి కమిషనర్లు సభ్యులుగా ఉంటారు.
- కేంద్ర హోం మంత్రి జోనల్ కౌన్సిళ్లకు ఉమ్మడి చైర్మన్‌గా వ్యవహరిస్తారు. అలాగే ఆ జోనల్‌లోని ముఖ్యమంత్రులు రొటేషన్ పద్ధతిలో సంవత్సర కాలానికి వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు.

**విధులు**

- రాష్ట్రాల విభజన తర్వాత ఏర్పడిన పరిణామాలను పరిష్కరించి ఆర్థిక అభివృద్ధి, సమగ్రతల మధ్య సమన్వయాన్ని సాధించడం.
- జోనల్ కౌన్సిల్ విధులన్నీ సలహా పూర్వకమైనవే.

**కేంద్రపాలిత ప్రాంతాలు**

- కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించి మౌలిక రాజ్యాంగంలో ప్రస్తావించలేదు.
- 1956లో ఏడో రాజ్యాంగ సవరణ ద్వారా వీటిని ఏర్పాటు చేశారు.
- కేంద్రపాలిత ప్రాంతాలు అనే భావన సంప్రదాయ సమాఖ్య వ్యవస్థకు భిన్నమైనవి.
- సమాఖ్యలో కేంద్ర రాష్ట్రాల మధ్య ప్రత్యక్షంగా అధికార విభజన ద్వారా సంబంధాలు ఏర్పరుస్తారు. కానీ కేంద్రపాలిత ప్రాంతాలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉంటాయి. కాబట్టి ఇది ఏకకేంద్ర వ్యవస్థకు దగ్గరగా ఉంటుంది.
- 1963లో కేంద్రపాలిత ప్రాంతాల చట్టాన్ని పార్లమెంట్ రూపొందించింది.
- భారత రాజ్యాంగంలో VIIIవ భాగంలో ప్రకరణ 239 నుంచి 241 వరకు కేంద్రపాలిత ప్రాంతాల నిర్మాణం, అధికారాలు, విధుల గురించి పేర్కొన్నారు.
- రాజ్యాంగంలోని ప్రకరణ 1 ప్రకారం భారత భూభాగంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వం ఆర్జించిన ఇతర భూభాగాలుంటాయి.
- 1956కు పూర్వం కేంద్రపాలిత ప్రాంతాలను పార్ట్-సి రాష్ట్రాలుగా పిలిచేవారు.
- ప్రారంభంలో పార్ట్-సి కి చెందిన రాష్ట్రాలు 10 ఉన్నాయి.
- 1956లో ఏడో రాజ్యాంగ సవరణ ద్వారా వీటిని కేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చారు.
- ఆ తర్వాత కొన్ని కేంద్రపాలిత ప్రాంతాలకు రాష్ట్ర ప్రతిపత్తిని కల్పించారు. ఉదా: హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపుర, మిజోరం, అరుణాచల్‌ప్రదేశ్, గోవాలను రాష్ట్రాలుగా మార్చారు.
- ప్రస్తుతం ఎనిమిది కేంద్రపాలిత ప్రాంతాలున్నాయి. అవి..
- అండమాన్ నికోబార్ దీవులు (1956), ఢిల్లీ (1956), లక్షదీవులు (1956), పుదుచ్చేరి (పాండిచ్చేరి) (1962), చండీగఢ్ (1966), జమ్మూకశ్మీర్ (2019), లడఖ్ (2019), దాద్రా నగర్ హవేలి, డామన్ డయ్యూ (2020).

**జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్**

---

**విద్య, ఉద్యోగ సమాచారం**

## రైట్స్ లిమిటెడ్‌లో...

**ప్రభుత్వ సంస్థ రైట్స్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 36
- పోస్టులు: జాయింట్ జనరల్ మేనేజర్, డీజీఎం, టీమ్ లీడర్, సేఫ్టీ ఇంజినీర్, జూనియర్ ఇంజినీర్, ప్రాజెక్ట్ ఇంజినీర్
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీలు: ఏప్రిల్16- 25 మధ్య నిర్వహిస్తారు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- వెబ్‌సైట్: www.rites.com

## ఈఎస్ఐసీలో...

**ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 43
- పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సూపర్ స్పెషలిస్ట్, సీనియర్ రెసిడెంట్స్
- దరఖాస్తు, చివరితేదీ, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- వెబ్‌సైట్: www.esic.gov.in

## ఎన్ఎండీసీ స్టీల్‌లో...

**ఎన్ఎండీసీ స్టీల్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 246
- పోస్టులు: అసిస్టెంట్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్, మేనేజర్, సీనియర్ మేనేజర్, డీజీఎం
- విభాగాలు: సివిల్, ఎలక్ట్రికల్, సెంట్రల్ ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్, మెకానికల్, ఆపరేషన్స్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 7
- వెబ్‌సైట్: https://nmdcsteel.nmdc.co.in

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్-డి, హైకోర్ట్ : జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

**భారతదేశం - నైసర్గిక స్వరూపాలు**

**మార్చి 17 తరువాయి**

# కేంద్ర శుష్క నేలల పరిశోధన కేంద్రం ఎక్కడ ఉంది?




**49. కింది వాటిని జతపరచండి.**

1. హుంజా లోయ — ఎ. కారకోరం
2. నూబ్రాలోయ — బి. సాల్తోరా
3. షిగర్ లోయ — సి. సియాచిన్
4. హిడెన్ పీక్ — డి. హస్సర్ హిమానీనదాలు

1) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
4) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

**50. కింది వాటిలో సరికానిది గుర్తించండి.**

ఎ. కారాకోరం పర్వత శ్రేణిని హిమనీనదాల పెంపక క్షేత్రంగా పిలుస్తారు
బి. కారాకోరం పర్వత శ్రేణిని భారత్‌లో కృష్ణగిరి పర్వతాలుగా పేర్కొంటారు
సి. సింధూ నది లడఖ్-జస్కర్ శ్రేణుల నుంచి ప్రవహిస్తూ రుంజి ప్రదేశం వద్ద విదీర్ణదరిని ఏర్పరుస్తుంది
డి. పంజాబ్ హిమాలయాల్లో అమర్‌నాథ్ పుణ్యక్షేత్రం ఉంది

1) ఎ, బి  2) సి, డి
3) బి, సి  4) డి

**51. కింది వాటిని జతపరచండి.**

ఎ. లుషాయి కొండలు — 1. జమ్మూకశ్మీర్
బి. మికిర్ కొండలు — 2. హిమాచల్ ప్రదేశ్
సి. పాట్‌కాయ్ కొండలు — 3. మిజోరం
డి. జ్వాలాముఖి దేవాలయం — 4. అసోం కొండలు
ఇ. హజ్రత్ బల్ మసీద్ — 5. అరుణాచల్ ప్రదేశ్

1) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
2) ఎ-3, బి-4, సి-5, డి-2, ఇ-1
3) ఎ-5, బి-4, సి-3, డి-2, ఇ-1
4) ఎ-3, బి-4, సి-5, డి-1, ఇ-2

**52. కింది వాటిలో సరైనది గుర్తించండి.**

1. నాగా కొండల్లో ఎత్తయిన శిఖరం సారామతి ఇది ఈశాన్య రాష్ట్రాల్లో అతి ఎత్తయిన శిఖరం
2. మణిపూర్‌లోని లుషాయి కొండల్లో ఎత్తయిన శిఖరం - పాంగ్‌పుమ్
3. లుషాయి కొండల్లో నివసించే తెగ కుకి ఇక్కడ ఉన్న లోయ జుకు లోయ
4. 1, 2, 3 సరైనవి

**53. కింది వాటిలో సరికానిది గుర్తించండి.**

1) హిమాద్రి శ్రేణిలోని 'లోట్స్' పర్వత శిఖరాన్ని 'సౌత్ పీక్' అంటారు
2) హిమాద్రి శ్రేణిలోని 'ధవళగిరి' శిఖరాన్ని 'వైట్ పీక్' అంటారు
3) హిమాద్రి శ్రేణిలోని 'నంగాపర్బత్' శిఖరాన్ని కిల్లర్ మౌంటేన్ అంటారు
4) పైవేవీ కావు

**54. జతపరచండి.**

ఎ. జమ్మూ-కశ్మీర్ — 1. నైనా దేవి ఆలయం
బి. హిమాచల్ ప్రదేశ్ — 2. వైష్ణో దేవి ఆలయం
సి. ఉత్తరాఖండ్ — 3. పరశురాం కుండ్
డి. అరుణాచల్‌ప్రదేశ్ — 4. హరిద్వార్

1) ఎ-2, బి-1, సి-4, డి-3
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-4, బి-3, సి-1, డి-2

**55. కింది వాటిలో సరైనది గుర్తించండి.**

ప్రవచనం (ఎ) : భారతదేశానికి ఉత్తరాన ఉన్న హిమాలయాలు సహజశక్తి రక్షణతో పాటు, సంస్కృతి, పర్యాటకపరంగా ప్రసిద్ధి చెందాయి, హిమాలయాలు జీవ నదులకు పుట్టినిల్లు
ప్రవచనం (బి) : హిమాలయాల్లో జన్మించే జీవనదులు అత్యంత సారవంతమైన ఉత్తర మైదాన నిక్షేపాలను ఏర్పరుస్తున్నాయి హిమాలయ గార్డెన్ నుంచి ప్రవహించే నదులు జలవిద్యుత్ ఉత్పాదనకు అత్యంత అనుకూలం

1) ఎ సరైనది  2) ఎ, బి సరైనవి
3) బి సరైనవి
4) ఎ సరైనది, బి అసత్యం

**56. కింది వాటిలో సత్య ప్రవచనాన్ని గుర్తించండి.**

ఎ - ఎగువ గంగా మైదానం నుంచి యమునా, శారదా, రామ్‌గంగా, గోమతి, గాగ్రా వంటి నదులు వాయవ్యం నుంచి ఆగ్నేయం వైపు ప్రవహిస్తున్నాయి
బి. దిగువ గంగా మైదానం గంగా-బ్రహ్మపుత్రా నదుల చేత ఏర్పడింది. ఈ మైదానంలో ప్రపంచంలో అతిపెద్ద టైడల్ అడవులు ఉన్నాయి
సి. గండక్ నది - కోసీ నదుల మధ్య ఉన్న భూభాగాన్ని 'మిథిల మైదానం' మగధ మైదానం అంటారు

1) ఎ, బి  2) బి, సి
3) ఎ, బి, సి  4) ఎ, సి

**57. కింది వాటిలో సరికానిది గుర్తించండి.**

ఎ. థార్ అనే పదం 'తుల్' నుంచి వచ్చింది
బి. లూనీ నదికి ఉత్తరాన ఉన్న సారవంతమైన మైదానాలను 'థాల్ ఇసుక మైదానం' అంటారు
సి. థార్ ఎడారి నుంచి ప్రధానంగా ప్రవహించే నది 'లూని నది'
డి. ప్రపంచంలో 9వ అతిపెద్ద ఉష్ణమండల ఎడారి 'థార్ ఎడారి'

1) ఎ, బి  2) ఎ, సి
3) ఎ, బి, డి  4) పైవేవీకావు

**58. కింది వాటిలో థార్ ఎడారికి చెందిన వాస్తవ అంశం ఏది?**

ఎ. దేశంలో థార్ ఎడారికి నీటిని అందించే ప్రధాన కాలువ - ఇందిరాగాంధీ కాలువ
బి. కేంద్ర శుష్క నేలల పరిశోధన కేంద్రం 'జోధ్‌పూర్' వద్ద ఉంది
సి. థార్ ఎడారిలో ఉన్న ప్రముఖ జాతీయ పార్క్ - డిసెర్ట్ నేషనల్ పార్క్
డి. ఈ ఎడారిలో ఉన్న 'ఉదంపూర్'ను సరస్సుల నగరంగా పేర్కొంటారు

1) ఎ, డి  2) ఎ, సి
3) బి, సి  4) 1, 2

**59. కింది ప్రతిపాదనల్లో సరైనది గుర్తించండి.**

ఎ. సాంబర్ సరస్సు దేశంలో అతిపెద్ద అంతఃస్థల ఉప్పునీటి సరస్సు
బి. రాజ్‌పిప్లా కొండలు-గర్విల్ కొండల మధ్యనున్న గ్యాప్‌లను కాండ్లా గ్యాప్ అని అంటారు
సి. థార్ ఎడారిలో వృక్ష శిలాజాల పార్క్ 'అకల్' ఉంది
డి. ఎడారిలోని ఉప్పునీటి జల భాగాలను రన్స్ బోల్సన్స్‌గా పిలుస్తారు

1) ఎ, బి, సి  2) ఎ, సి, డి
3) బి, సి, డి  4) ఎ, బి, డి

**60. కింది వాటిలో సరికానిది గుర్తించండి.**

1) జర్మనీ దేశంలో రూర్ అనే ప్రాంతం ఖనిజాలకు ప్రసిద్ధి చెందింది
2) రూర్ ఆఫ్ ఇండియా పీఠభూమి - చోటా నాగపూర్ పీఠభూమి
3) రూర్ ఆఫ్ ఇండియా రివర్ బేసిన్ - దామోదర్ రివర్ బేసిన్
4) మాల్వా పీఠభూమికి తూర్పున బుందేల్‌ఖండ్, బఘెల్‌ఖండ్ పీఠభూమి ఉంది

**61. కింది వాటిలో సరైన ప్రతిపాదన సూచించండి.**

ఎ. ద్వీపకల్ప పీఠభూమిలో అత్యంత ఎత్తయిన శిఖరం - అనైముడి
బి. నర్మద నదికి దక్షిణ దిశన ఉన్న పీఠభూమిని - దక్కన్ పీఠభూమి అంటారు
సి. మాల్వా పీఠభూమికి ఈశాన్యంలో 'రాజ్‌మహల్ కొండలు' ఉన్నాయి

1) ఎ, సి  2) బి, సి
3) ఎ, బి  4) ఎ, బి, సి

**62. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ప్రతిపాదన (ఎ) : చోటా నాగ్‌పూర్ పీఠభూమిని రూర్ ఆఫ్ ఇండియాగా భారత ఖనిజాల గిన్నెగా పేర్కొంటారు
ప్రతిపాదన (బి) : చోటా నాగర్‌పూర్ పీఠభూమిలోని దమోదర్ నది పరీవాహక ప్రాంతం అనేక రకాల ఖనిజాలకు నిక్షేపాలకు ప్రసిద్ధి చెందింది

1) (ఎ)  2) (బి)
3) (ఎ) కి బి సరైన వివరణ
4) (బి) కి (ఎ) సరైన వివరణ

**63. కింది వాటిలో 'ఆరావళి పర్వతాల'కు చెందిన అంశం?**

ఎ. ఆరావళి పర్వతాలు ప్రపంచంలో అతిప్రాచీన, పురాతన అవశిష్ట ముడుత పర్వతాలు
బి. ఆరావళి పర్వతాలు ఉత్తర అంచున అత్యంత ప్రాచీనమైన రాగి ఖనిజం లభించే ఖేత్రి గనులు విస్తరించి ఉన్నాయి
సి. ఆరావళి పర్వతాల్లో 'అబూ ప్రాంతంలో ఎత్తయిన శిఖరం - గురుశిఖర్'
డి. బొరాట్ పీఠభూమి ఆరావళి పర్వతాల్లోని అంతర్భాగం అయ్యింది

1) ఎ, డి  2) బి, సి
3) ఎ  4) పైవన్నీ

**64. జతపరచండి.**

ఎ. ఆరావళి పర్వతాలు — 1. దొడబెట్ట
బి. నీలగిరి పర్వతాలు — 2. గురుశిఖరం
సి. పశ్చిమకనుమలు — 3. అనైముడి
డి. తూర్పు కనుమలు — 4. మహేంద్రగిరి

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-1, సి-3, డి-4
3) ఎ-1, బి-3, సి-2, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**65. కింది వాటిలో లాగూన్స్ రకానికి చెందిన సరస్సు ఏది?**

ఎ. వెంబనాడ్, అష్టముడి
బి. చిలుకా
సి. లోనార్  డి. థల్

1) ఎ, సి  2) ఎ, బి
3) బి, సి  4) సి, డి

**66. కింది ప్రకటనలను పరిశీలించండి.**

ఎ. అరుణాచల్ ప్రదేశ్‌లో శివాలిక్ పర్వత శ్రేణులను మిష్మి కొండలు అంటారు
బి. మినికాయ్ దీవులు అరేబియా సముద్రంలో ఉన్నాయి
సి. అధిక మొత్తంలో ప్రజలు పూర్వ కాలంలో భారతదేశంలోకి పశ్చిమ హిమాలయాల ద్వారా ప్రవేశించేవారు

1) ఎ సరైనది, బి, సి సరికావు
2) ఎ, బి సరైనవి
3) ఎ సరికాదు, బి, సి సరైనవి
4) ఎ, బి, సి సరైనవి

**67. కింది వాటిలో సరికానిది గుర్తించండి.**

ఎ. సహజ ఓడరేవులు అధికంగా దేశంలో పశ్చిమ తీరంలో ఉన్నాయి
బి. సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్ అని ముంబయి నగరాన్ని అంటారు
సి. వీలర్ దీవి/అబ్దుల్ కలాం దీవి వంగ తీరంలో ఉంది
డి. తూర్పు-పశ్చిమ కనుమలు కలుసుకునే ప్రాంతం - గజలూరు

1) ఎ, డి  2) బి, సి
3) సి  4) బి

**68. కింది వాక్యాల్లో సత్య ప్రవచనాన్ని గుర్తించండి.**

ఎ. వజ్రాలు లభించే పన్నా కొండల్లో, పన్నా నేషనల్ పార్క్ ఉంది
బి. మహాదేవ కొండల్లో ఉన్న ప్రముఖ వేసవి విడిది కేంద్రం పంచమర్హి
సి. సాత్పురా పర్వతాల్లో ఉన్న ప్రముఖ జలపాతం ధువన్ ధార

1) ఎ, సి  2) బి, సి
3) ఎ  4) 2, 3

**69. కింది వాటిలో ద్వీపకల్ప పీఠభూమిలోని పర్వతాలు, నదులను ఉత్తరం నుంచి దక్షిణం వైపు వరుస క్రమంలో అమర్చండి.**

ఎ. నర్మదానది
బి. సాత్పురా పర్వతాలు
సి. వింధ్యా పర్వతాలు
డి. తపతి నది
ఇ. అజంతా కొండలు

1) సి, ఎ, బి, డి, ఇ
2) సి, ఎ, డి, బి, ఇ
3) ఎ, సి, డి, బి, ఇ
4) బి, డి, సి, ఎ, ఇ

**70. కింది వాటిలో సరికానిది గుర్తించండి.**

1) హిమపాతాల గురించి అధ్యయనం చేయడాన్ని గ్లేసియాలజీ అంటారు
2) ద్వీపకల్ప పీఠభూమిలో అతి ముఖ్యమైన ఆర్థిక వనరు ఖనిజాల నిల్వలు
3) నాగరికతకు పునాదిగా పేర్కొన్నవి - పీఠభూములు
4) నీలగిరి కొండల్లో కలహట్టి జలపాతం ఉంది

**71. కింది వాటిలో సరిగా జతపరచనిది గుర్తించండి.**

1) తెలంగాణలోని గోదావరి నది పరీవాహక ప్రాంతంలో విస్తరించి ఉన్న ఖనిజ నిల్వలు - గోండ్వానా శిలలు
2) తెలంగాణలో అతిప్రాచీన శిలలు - ధార్వాడ్ శిలలు
3) కర్ణాటక రాష్ట్రంలోని బాబాబుడాన్ కొండల్లో ఎత్తయిన శిఖరం - ములంగిరి
4) తపతి - గోదావరి నదుల మధ్య పాల్‌ఘాట్ కనుమ ఉంది

**72. కింది వివరణ గమనించి సరైనది సూచించండి.**

ఎ. బ్రహ్మపుత్ర నది పూర్వవర్తిత్వ నది
బి. దీన్ని టిబెట్‌లో సాంగ్ పో, చైనాలో మార్లుంగ్ నదిగా పిలుస్తారు
సి. దేశంలో అతి గట్టిగా ఉండే నైసర్గిక స్వరూపం. దక్కన్ పీఠభూమి

1) ఎ  2) ఎ, బి
3) బి, సి  4) ఎ, బి, సి

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 49.1 | 50.4 | 51.2 | 52.4 |
| 53.4 | 54.1 | 55.2 | 56.3 |
| 57.4 | 58.4 | 59.1 | 60.4 |
| 61.4 | 62.3 | 63.4 | 64.2 |
| 65.2 | 66.4 | 67.3 | 68.4 |
| 69.1 | 70.3 | 71.4 | 72.4 |

శ్రీనివాస్
ఏకేఆర్ స్టడీసర్కిల్, వికారాబాద్